


# మనం

తూర్పు పశ్చిమ జిల్లాలు

మంగళవారం 15-07- 2025

4 పేజీలు




## సీఎం గా బాధ్యతలు చేపట్టనున్న పవన్ కళ్యాణ్..?



**పాలకొల్లు,జూలై 15,మనం ప్రతినిధి :** ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంచార్జ్ ముఖ్య మంత్రి గా బాధ్యతలు చేపట్ట నున్నారు.సీఎం గా నాలుగు రోజులు పాటు ఇంచార్జ్ "ముఖ్యమంత్రి"గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.సీఎం చంద్రబాబు సింగపూర్ టూర్ నేపథ్యంలో పవన్ కి ఇంచార్జ్ బాధ్యతలు పవన్ కళ్యాణ్ కు సీయం చంద్రబాబు అప్పగించ నున్నట్లు తెల్సింది. ఈ నెల 26 నుంచి 30 వరకు సింగపూర్‌లో సీఎం చంద్రబాబు బృందం టూర్ వేసుకున్న విషయం తెల్సిందే. సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్ వెళ్లానున్నారని సమాచారం.అయితే ఈ 4 రోజులు సీఎం హోదాలో ఏవైనా అధికారిక నిర్ణయాలు తీసుకుంటారా, వాటిపై సంతకాలు చేస్తారా అనేది తెలియాల్సి వుంది.కాగా ఇంచార్జ్ గా నైనా సరే మొదటి సారిగా సీఎం గా పవన్ కళ్యాణ్ పదవీ బాధ్యత లు స్వీకరిస్తున్న తరుణం లో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల తలరాత మారుస్తున్న చంద్రబాబు...

### మానవత్వంతో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.

### 54 మందికి సీఎంఆర్ఎఫ్ 50 లక్షల చెక్కులను అందజేసిన మంత్రి రామానాయుడు



, **పాలకొల్లు, జూలై 14,మనం ప్రతినిధి :** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల తలరాతను ముఖ్యమంత్రి చంద్రబాబు మారుస్తున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు కార్యాలయంలో నియోజకవర్గంలో పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన 54 మందికి ముఖ్యమంత్రి సహాయనిధిగా 50 లక్షల రూపాయల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని పేదలు వైద్యం కోసం చేసిన అప్పుల ఇబ్బందులు లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో వారం వారం అరకోటికి పైగా అందిస్తున్నట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో అరాకోరా మాత్రమే అందజేసే వారిని నేడు దర్జా చేసుకున్న ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి వైద్య సాయం పొందిన ప్రతి ఒక్కరూ తమకు జరిగిన ఉపకారాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేసేలా ప్రచారం చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా సూపర్ సిక్స్ హామీలన్నిటిని నెరవేర్చమన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఎప్పుడు మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర



రామ్మోహన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పట్టణ అధ్యక్షుడు జీవీ పొట్నూరు శ్రీనివాస్ మండాది అవినాష్ జగ్రత్ రాంబాబు మల్లంపల్లి పకీర్ బాబు త్స వటపల్లి నాగబాబు కావు కోడి విజయభాస్కర్ పాముల రజిని పిల్లపుడు అయ్యప్ప నాయుడు ఇంటి శ్రీరాములు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మామిడి శెట్టి పెద్దిరాజు బోనం నాని తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక స్వావలంబన కు ప్రభుత్వ సాయం



**కాట్రేనికోన, జూలై 14 మనం న్యూస్ :** గ్రామీణ ప్రాంత మహిళలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) తో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణా కేంద్రం లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తాము కుట్టిన దుస్తులను ఆన్లైన్ ద్వారా నే గాక ప్రభుత్వం పరంగా అమ్మకాలు సాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. మహిళలు అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎల్లవేళలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, నడింపల్లి సుబ్బరాజు, త్సవటపల్లి నాగు, సర్పంచ్ చెల్లి సురేష్, త్సవటపల్లి శ్రీను, ఎం. శ్రీనివాస వర్మ ,చంటి, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## హోం వర్క్ చేయలేదని చేయి కాల్చారని యూకేజీ విద్యార్థి ఆరోపణ

### వైస్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్



**పాలకొల్లు, జూలై 14,మనం ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని ఓ ప్రైవేట్ కాన్వెంట్లో యూకేజీ చదువుతున్న చిన్నారి తనను హోం వర్క్ చేయలేదని అగ్గిపుల్ల కాల్చి అంటించారని, సూదితో గుచ్చారని, నెత్తి మీద గొప్పు కట్టేలా మొట్టారని ఆరోపించాడు. దీనిపై ఆ చిన్నారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. దీనికి ఎస్ఎఫ్ఐ కూడా మద్దతు ఇచ్చినట్లు తెలిసింది. కాగా స్కూలు యాజమాన్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న వైస్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. దీంతో ఆందోళన విరమించినట్లు సమాచారం. ఈ విషయమై ఎలాంటి పోలీస్ కేసు నమోదు కాలేదని తెలిసింది.

## ఉప్పాల హారిక పై జరిగిన దాడిని ఖండించిన పోనమాల



**నూజివీడు జులై 14 మనం ప్రతినిధి :** కృష్ణా జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పల హారికపై జరిగిన దాడిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ విభాగ అధ్యక్షులు పోనమాల నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఆదివారం నాగరాజు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ దాడి రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని, మహిళా నాయకురాలిపై జరిగిన ఈ దుర్మార్గపు చర్య రాజకీయ హింసను ప్రోత్సహించే కూటమి ప్రభుత్వ వైఖరిని బట్టబయలు చేస్తుందని ఆయన అన్నారు. "కృష్ణా జిల్లా జడ్పీ చైర్‌పర్సన్‌పై జరిగిన ఈ దాడి అత్యంత దారుణమైనది అని పోలీసుల సమక్షంలోనే ఇటువంటి ఘటనలు జరగడం రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కుప్పకూలినట్లు చూపిస్తుంది అని నాగరాజు అన్నారు. ఈ దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోనమాల నాగరాజు పేర్కొన్నారు. ఈ ఘటన రాష్ట్రంలో మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన లేవనెత్తుతోందని, కూటమి ప్రభుత్వం ఈ దాడిని ప్రోత్సహించేలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ దాడిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రంథ పఠనం విజ్ఞాన దాయకం

### రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ



**పెనుగొండ జులై 14 మనం న్యూస్ :** రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ ఆచంటలో జరుగుతున్న మహా రుద్రయాగానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికి యాగశాలకు తీసుకువెళ్ళారు.రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ కాసేపు అక్కడ సమయాన్ని గడిపిన తదనంతరం వేదిక వద్దకు చేరుకున్నారు. పండితులు వేద ఆశీర్వచనం చేసారు.తర్వాత ప్రముఖ రచయిత ఎం ఆర్ వి సత్యనారాయణ మూర్తి, రచించిన " తుమ్మెదా ఓ తుమ్మెదా" కథల పుస్తకాన్ని రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గ్రంథ పఠనం విజ్ఞాన దాయకమని, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని అన్నారు. అనేక పుస్తకాలు రాసిన రచయిత ఎమ్మార్వీ ని, ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు, స్థానిక తెలుగు దేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ,నాయకులు,పలువురు గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

మనం

మంగళవారం 15- 07 - 2025

# సీనియర్ జర్నలిస్ట్ వీరా సత్యం కన్నుమూత..

## నివాళులర్పించిన మంత్రి నిమ్మల





**పాలకొల్లు, జూలై 14,మనం ప్రతినిధి :** పాలకొల్లు నాగరాజు పేటలో నివసిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ వీరా సత్యనారాయణ (ఎస్. వీరా ) (90) ఆదివారం రాత్రి 9 గంటల 15 నిమిషాలకు కన్నుమూశారు. గత పది రోజులుగా వయోభారంతో అనారోగ్యంతో బాధపడుతున్న వీరాసత్యం మంచానికే పరిమితమయ్యారు. సత్యం అకాల మరణం పట్ల స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సోమవారం ఉదయం నాగరాజు పేట మూడో వీధిలో ఉన్న సత్యం నివాసానికి చేరుకుని ఆయన భౌతికయానికి పూలదండ సమర్పించి ఘన నివాళు లర్పించారు. జరిగిన ఘటనపై మంత్రి రామానాయుడు కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వీరితోపాటు స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఎం ఎన్ వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు, ఐజేయూ సభ్యులు ముత్యాల శ్రీనివాస్, ఏపీడబ్ల్యూజే చిన్న పత్రికల జిల్లా అధ్యక్షుడు కాగిత సూర్యనారాయణ తదితరులు వీరాసత్యం భౌతికాయానికి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సత్యం పెద్ద కుమారుడు వెంకటరమణ ఏలూరు సి ఆర్ ఆర్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తూ అనారోగ్య కారణం వల్ల 2018లో కన్నుమూశారు. సతీమణి సత్యవతి గత ఏడాది ఆగస్టు 5వ తేదీన పరమపదించారు. ఎస్ వీరా గా పేరు పొందిన సత్యం గతంలో మూకీ సినిమాలకు హిందీ సినిమాలకు తెలుగులో డబ్బింగ్ చెబుతూ ప్రేక్షకుల మన్ననలు పొందారు. ప్రముఖ సినీ నిర్మాత మాజీ ఎంపీ చేగొండి వెంకట హర రామ జోగయ్య ( హరిబాబు ) నిర్మాణ సారథ్యంలో, ఈరంకి శర్మ దర్శకత్వంలో 1977లో రూపొందిన చిలకమ్మ చెప్పింది సినిమాలో సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. దర్శకరత్న దాసరి నారాయణరావు సారథ్యంలో గతంలో కొనసాగిన దాసరి కల్చరల్ యూనిట్, దర్శకుడు కోడి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన లలిత కళాంజలి నాటిక, నాటకాలకు సంబంధించి స్థానిక కళాకారులకు మేకప్ మాన్ గా సత్యం విశిష్ట సేవలు అందించారు. గత 1992 నుండి ఏలూరు టైమ్స్, స్టేట్ టైమ్స్ దినపత్రికల్లో జర్నలిస్టుగా సేవలందిస్తూ ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న మీడియా అక్రిడిటేషన్ కార్డ్ లు కలిగియున్న సీనియర్ జర్నలిస్టుగా పేరు ప్రఖ్యాతులు పొందారు. స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటేశ్వరరావు సారథ్యంలో ఉపాధ్యక్షులుగా సేవలందిస్తూ ప్రెస్ క్లబ్ పురాతన భవన నిర్మాణంలో తన వంతు సేవలందించారు. వీరా సత్యనారాయణకు ప్రస్తుతం ఇద్దరు కుమార్తెలు పద్మావతి, సాయి లక్ష్మి , ఇద్దరు కుమారులు నరసింహారావు, రామకృష్ణ ఉన్నారు.

# ఆర్.సి.యం చర్చ్ ప్రక్కన అసాంఘిక కార్యకలాపాలు గ్రామస్థుల ఆందోళన



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 14(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలంలోని పెరంపేట గ్రామంలో గల ఆర్.సి.యం చర్చ్ ప్రక్కన ఉన్న డ్రైనేజీ పై కొంతమంది వ్యక్తులు రాత్రి ఒంటిగంట వరకు మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ చర్యల వల్ల చర్చ్ పరిసర ప్రాంత ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది చర్చి లోనికి వెళ్లే ముఖద్వారం ముందు బల్లలు పెట్టి ఇక్కడ బస్టాండ్ కడతాం అని బెదిరిస్తూ మద్యం మత్తులో కొందరు వ్యక్తులు సంఘస్తుల పై దూషణలు చేస్తూ కర్రలతో దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నట్లు నివేదికలున్నాయి. ఈ ఘటనలతో చర్చ్ గౌరవం భక్తుల శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడింది చర్చ్ పరిసర ప్రాంత ప్రజలు భయంతో బయటకు రావడాన్ని కూడా మానేస్తున్నారు.

**గ్రామస్తులు మరియు సంఘస్తులు ప్రధాన డిమాండ్లు........**

చర్చ్ ముఖద్వారాన్ని అడ్డుకుంటున్న బల్లలను తక్షణమే తొలగించాలి. డ్రైనేజీ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలి. రాత్రివేళ మద్యం సేవనంతో పాటు అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు పికెట్లు ఏర్పాటు చేయాలి. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం గురించి గ్రామస్తులు సంఘస్తులు కలిసి పోలీసు రెవెన్యూ మరియు పంచాయతీ అధికారుల తక్షణ జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ పరిస్థితిని అదుపులోకి తేవాలని మీడియా మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తున్నాటు సోమవారం ఈ విషయాన్ని స్పందన ద్వారా డొక్కా రాజేష్ మొయ్యేటి పండు కొర్ర ఏసు కలపాల యేసు మల్లిపూడి రమేష్ ప్రత్తిపాటి అనిల్ లాగు పవన్ ఈరోజు జంగారెడ్డి గూడెం మండల తాసిల్దార్ వారికి అందజేయడం జరిగిందని తెలిపారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)



**జగ్గంపేట జులై 14:మనం న్యూస్.జగ్గంపేట :** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొత్త నారాయణమూర్తి దమయంతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను కొత్తకొండ బాబు ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని పనులు కూడా మొదలుపెట్టామని తొందర్లోనే అన్నా క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కొత్త యశ్వంత్, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, ఎస్ చంద్రశేఖర్, తటవర్తి సత్యనారాయణ, బోండా నూకబాబు, మానేపల్లి బంగార్రాజు, మానేపల్లి వీర్రాజు గుప్తా, బొండాడ జగన్, వి రాధాకృష్ణ రావు, కొత్త నాగ పండు, కొత్త వీర్రాజు, కొత్త కుమార్, కొత్త నాగ వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, కొత్త ప్రసాద్, వి శ్రీరామ్ మూర్తి, కంచర్ల బాబు, వి నాగసత్య, కే నాగేశ్వరరావు, ఏ శివప్రసాద్, వి అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి



**కాట్రేనికోన జులై 14 మనం న్యూస్ :** ప్రతి ప్రధానోపాధ్యాయుడు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా, డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీలు పిలుపునిచ్చారు. కాట్రేనికోన మండలం చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రారంభమైన నాలుగు రోజుల లీడర్‌షిప్ ట్రెయినింగ్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల నిర్వహణలో నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమన్నారు. పాఠశాలను సమర్థవంతంగా నిర్వహించడానికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇది ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా బోధన ఉండాలన్నారు. సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల్ట్)లో భాగంగా ప్రధానోపాధ్యాయుల్లో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసేందుకు నాలుగు రోజుల ఆఫ్‌లైన్ శిక్షణనిస్తున్నట్లు వారు తెలిపారు. ట్రెయినింగ్ సెంటర్ కోఆర్డినేటర్, ఏఎంవో పి.రాంబాబు మాట్లాడుతూ రెసిడెన్షియల్/నాన్ రెసిడెన్షియల్ విధానంలో సాగుతున్న శిక్షణలో జిల్లా వ్యాప్తంగా 650 మంది ప్రధానోపాధ్యాయులకు మూడు విడతల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. స్వీయ అవగాహన, నిర్వహణ, పాఠ్యాంశాల బోధన నిర్వహణ, అభ్యసన సంస్కృతిని ప్రోత్సహించడం, పరిశీలన, ఆర్థిక వనరుల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సమగ్ర శిక్షా ఏపీవో, జీసీడీవో డాక్టర్ ఎంఏకే భీమారావు మాట్లాడుతూ ప్రతి ప్రధానోపాధ్యాయుడు మానసిక ధృఢత్వానికి శిక్షణ ఉపకరిస్తుందన్నారు. అనంతరం మాస్టర్ ఫెసిలిటేటర్స్ ఎ.రామచంద్రరావు, ఎస్.ఎస్.శ్రీధర్‌కృష్ణ, చిట్టినీడి నిరంజని, పోతుల శ్రీనివాసరావు, పీఎస్‌బీకే సుందరి, నంద్యాల విజయకుమారి, పి.శ్రీరామచంద్రమూర్తి, కె.శ్రీరామకృష్ణలు నాయకత్వ లక్షణాలపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణనిచ్చారు. శిక్షణలో మండల విద్యాశాఖాధికారులు ఆర్.ఉదయభాస్కరరావు, ఎస్.సత్యకృష్ణ, జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన 260 మంది నుంచి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సామాన్య, మధ్య తరగతి ప్రజల సంక్షేమ మే టీడీపీ లక్ష్యం

## మంత్రి కొల్లు రవీంద్ర

## కార్యకర్తలే పార్టీ కి వెన్నుముక



**కాట్రేనికోన జులై 14 మనం న్యూస్ :** సామాన్య మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం గ్రంధి నాగేశ్వరరావు కళ్యాణ మండపం నందు నిర్వహించిన నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ సూచనలతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలకు కృషి చేస్తుందన్నారు. తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి చూపించామన్నారు. ఏడాది పాలనా కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం ప్రజలు సంతోషంగా ఉన్నారని అది గిట్టని జగన్ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎన్ని కుట్రలు కుతంతాలు పన్నినా కూటమి ప్రభుత్వాన్ని ఏమీ చేయలేదని వైసీపీ నాయకులపై విమర్శలు చేశారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాట్లాడుతూ కోనసీమలో రైలు కూత వినిపించేందుకు కృషి చేస్తున్నానని, కోర్టు కేసులు లేకుండా రైతు లతో మాట్లాడమని తెలిపారు. మాజీ జడ్పీటీసీ నాగిడి నాగేశ్వర రావు సమావేశం తీర ప్రాంత గ్రామాలలో శిదిలస్థితిలో ఉన్న వంతెనలు, త్రాగు నీటి సమస్యలు గురించి ఎంపీ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ మత్స్య కార గ్రామాలలో తన తండ్రి హయాంలో నిర్మించిన బ్రిడ్జి లు స్థానంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో నూతన బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా కొత్త ట్యాంకుల నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు అనంతరం పల్లం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజల యొక్క అభిప్రాయం తెలుసుకున్నారు . కార్యక్రమం లో పొలిట్ బ్యూరో సభ్యులు, రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరావు, సివిల్ సప్లై డైరెక్టర్ మోకా ఆనంద సాగర్, గుత్తుల సాయి, గోలకోటి దొరబాబు, నడింపల్లి సుబ్బరాజు, చెల్లి సురేష్, రంబాల రమేష్, చెల్లి అశోక్, మాదే యోగేశ్వరి, దండుప్రోలు సత్య, సంగాని వెంకటేశ్వర్లు, ఆకాశం శ్రీనివాస్, సోషల్ అధ్యక్షులు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 15న జగ్గంపేట లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో పాల్గొనున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ.

## ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**జగ్గంపేట జులై 14: మనం న్యూస్.జ గ్గంపేట :** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జగ్గంపేట టౌన్ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, టిడిపి ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీ మంగళవారం జగ్గంపేట పట్టణంలో పురపాలక శాఖ మంత్రి పి నారాయణ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 15వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయానికి చేరుకుంటారని. అక్కడ నుండి జగ్గంపేటలో కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని జగ్గంపేట నాయకులందరూ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి, పీల మహేష్, గెద్దాడ సత్యవేణి, దేగల సత్తిబాబు, వైభోగుల కొండబాబు యాదవ్, ఎండి కాజా, ముక్క పాలు బాబు, పలివెల యేసు రాజు, రిస్ రమణ, గొర్ల వీరబాబు, వాకారెడ్డి, ఆయిల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానంవ లో ఘనంగా సంకష్ట చతుర్థి





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 14(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలం రామచంద్రపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు సంకష్ట చతుర్థి సందర్భముగా ఉపాలయమయిన విగ్నేశ్వరునికి ఉదయం ఏడు గంటల నుండి ఆలయ అర్చకులు మద్దూరి వంశీ కృష్ణ శర్మ వారిచే మండపారాధన పుణ్యాహవచనం పంచామృత అభిషేకములు గణపతి హోమము నీరాజనం మంత్రపుష్పములు గోత్రనామార్చనలు అత్యంత వైభవోపేతముగా జరిగినవి ఈ రోజు ఆలయ కమిటి అధ్యక్షులలో ఒకరిమయిన గ్రామ పెద్దలు టీడీపీ సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ (సత్తిపండు) వారి జన్మదినము మరియు మరొక గౌరవ అధ్యక్షులయిన సత్తిపండు వారి సోదరులు పరిమి ధర్మరాజు వారి %d% విజయ భారతి దంపతులు అమెరికా లో ఉంటున్న వారి మనవరాలు కోరా తన్వి చౌదరి పుట్టినరోజు సందర్భముగా అభిషేకము మరియు హోమము కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటి అధ్యక్షులు పరిమి ధర్మరాజు వారి పరిమి సత్తిపండు వారి దంపతసమేతముగా పాల్గొన్నారు కమిటీ ఉపాధ్యక్షులు వట్టికూటి ధర్మారావు గారు సభ్యురాలు పువ్వాడ సీతామహాలక్ష్మీ కోరా కొండమ్మ మోటమారి గణేష్ తాణింకి వీరభద్రరావు శ్యామల దంపతులు గ్రామ పెద్దలు ప్రజలు భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రహదారుల పరిస్థితి పై కలెక్టర్ తో చింతలపూడి శాసన సభ్యులు సమీక్షా





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 14(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం రహదారులు గురించి చింతలపూడి నియోజకవర్గం రహదారుల దుస్థితి ని మెరుగు పరచలసిందిగా చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి వారి ని కోరారు ఈ మేరకు కలెక్టర్ %=దీ% అధికారులతో పరిస్థితి ని సమీక్షించారు ఏలూరు జంగారెడ్డిగూడెం రహదారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని జంగారెడ్డిగూడెం పట్టణంలో మెయిన్ రోడ్లు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయని వర్షాకాలం వలన వాహనదారులు యాక్సిడెంట్ లకు గురవుతున్నారని యుద్ధ ప్రాతిపదికన రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ కోరారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా అయ్యారావుకి వైసీపీ శ్రేణులు సత్కారం





**గొల్లప్రోలు జూలై 14, మనం న్యూస్ :** స్థానిక వైసీపీ నాయకుడు మొగలిఅయ్యారావుకు వైయస్సార్ పార్టీ అధిష్టాన వర్గం పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథం సూచనల మేరకు ఆ పార్టీ అధిష్టానం మొగలి అయ్యారావుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ జనరల్ సెక్రెటరీ పదవి నియమించడంతో సోమవారం గొల్లప్రోలు పట్టణ వైయస్సార్ పార్టీ శ్రేణులు గొల్లప్రోలు మెయిన్ రోడ్ లో అయ్యారావును సాలువాగప్పి ఘనంగా సత్కరించారు అనంతరం పార్టీ శ్రేణులు ర్యాలీగా పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇంచార్జి శ్రీమతి వంగా గీతను పిఠాపురం ఆ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొగలి అయ్యారావు కాకినాడ మాజీ ఎంపీ వైయస్సార్ పార్టీ పిఠాపురం ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రామిశెట్టి సత్తిబాబు మొగలి అప్పన్న 16వ వార్డు కౌన్సిలర్ గంటపుల స్వామి గొల్లప్రోలు నగర పంచాయతీ కాప్స్ మెంబర్ ఇరుగుల్లా యేసు గొల్లప్రోలు నగర పంచాయతీ వైస్ చైర్మన్ గంధం నాగేశ్వరరావు దాసం పూసలు పలువురు కౌన్సిలర్లు అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నాయకులు పెద్దలుపెత్తందారులుఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# చెందుర్తిలో ఎండిపోతున్న మెట్ట పంటలు

## ఆందోళన చెందుతున్న రైతులు.





**గొల్లప్రోలు. జూలై14. మనం న్యూస్:** గొల్లప్రోలుమండలంచే0దుర్తిపరిధి మెట్ట భూములకు సకాలంలో నీరు అందక రైతులు మెట్ట వ్యవసాయం మిర్చి బొబ్బర్లు మినుము నువ్వులు రైతులు సాగు చేసే పంట భూములకు సాగునీరు అందక100లాది ఎకరాల మిర్చి సాగు ఎండిపోయే ప్రమాదం కనిపిస్తుందని గొల్లప్రోలు మండలం చందుర్తి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాగే తొలకరి ఒరిస్సాగులో భాగంగా సాగునీరు పూర్తిస్థాయిలో చందుర్తి ఆయకట్టు భూములకుఅందకపోవడంతో పోసిన ఓరి నారుమలు సైతం మొలకలు రావటంలేదని అన్నదాతలుల బోదిబో మంటున్నారు చందుర్తిలో ఏ రైతును కదలేసిన ప్రభుత్వం పుష్కరకాలువ పనులు ప్రారంభించిన నేపథ్యంలో చందుర్తి ఆయికట్టుభూములకు ఈ దుస్థితి ఏర్పడిందని అన్నదాతలు వాపోతున్నారు దీనిపై ప్రభుత్వ అధికారులు పిఠాపురం శాసనసభ్య డు.రాష్ట్ర డిప్యూటీ సీఎం రైతు శ్రేయస్సుకోరితొలకరిసాగుకుసకాలం లో చందుర్తికి సక్రమంగా సాగునీరు విడుదలయ్యే విధంగా చర్యలు చేపట్టి పంటలు నష్టపోతున్నఅన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు చేతికి రాకపోతే రైతు కుటుంబాలు రోడ్డును పడతాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# స్ఫూర్తి శిఖరం బాబా సాహెబ్ అంబేద్కర్

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎంపీ హరీష్ బాలయోగి.





**కొత్తపేట జూలై 14 మనం న్యూస్.** ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక దేశంగా భారతదేశం ప్రపంచ పటంలో ఉన్నత స్థానంలో నిలబడడానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన సేవలే నిరుపమానమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం కొత్తపేటలోని రెడ్డప్ప వారి పేటలో ఏర్పాటుచేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ తో కలిసి ఎమ్మెల్యే బండారు ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం పోరాడారని వ్యాఖ్యానించారు. నాటి, నేటి, భావితరాలకు ఆయన ఒక స్ఫూర్తి శిఖరమని కొనియాడారు. అంబేద్కర్ బాటలో పయనించడం ద్వారా మనమంతా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు హరీష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచే రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత అంబేద్కర్ దని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేసి వాటిని సాకారం చేసుకోవడమే అంబేద్కర్ కు మనమిచ్చే గౌరవం అని ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు.

# చేబ్రోలులో అక్రమ నిర్మాణాల జోరు







## పట్టించుకోని పంచాయతీ రెవెన్యూ అధికారులు

**గొల్లప్రోలు జూలై14. మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు జాతీయ రహదారి సత్తమ్మ తల్లి ఆలయ సమీపంలో ప్రభుత్వ నిబంధనలకువిరుద్ధంగాపంటభూ ములను ఎర్ర కంకర తో పూడ్చి ఎటువంటిపంచాయితీఅనుమతులు లేకుండా పంట భూములలో అక్రమ నిర్మాణాలుయదేచ్చగా సాగిస్తున్నారని.పలువురుస్థానికులు ఆరోపిస్తు న్నారు ఇలానే కొనసాగితే రాను రాను పంట భూములు కనుమరుగయ్యి గ్రామీణ ప్రాంతాలలో రైతులు కూలీలు ఉపాధికోల్పోయేఅవకాశాలుమెండు గా.కనిపిస్తున్నాయిఅన్నారు అలాగే అక్రమార్కులుప్రభుత్వనిబంధనలకు విరుద్ధంగా ఇటువంటి కన్వర్షన్ పంచాయితీ అనుమతులు లేకుండా కళ్యాణ మండపాలు హెూటల్స్ మద్యం వ్యాపారాలకు అనువుగా ఉండేలా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నవిమర్శలువినిపిస్తు న్నాయి దీనిపై పంచాయతీ రెవెన్యూ శాఖఅధికారులుఅక్రమనిర్మాణాలను నిరోధించే దిశగా చర్యలు చేపట్టాలని చేబ్రోలు దుర్గాడ ప్రజలు పంచాయతీ రెవెన్యూ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సమస్య కాకినాడ జిల్లా కలెక్టర్ శాన్మోహన్ దృష్టికితీసుకువెళ్లడం జరుగుతుందని చేబ్రోలుదుర్గాడపంచాయితీఅధికారు లను ప్రజలు హెచ్చరించారు..

# ఎమ్మెల్యే బండారు చొరవతో ఏళ్ళనాటి సమస్యకు పరిష్కారం

## మూలస్థానంకు కాజ్ వే నిర్మాణం పనులు ప్రారంభం.

## వరద ముంపు బాధ తప్పుతుంది.

## ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు జూలై 14 మనం న్యూస్.** గోదావరిలో ఎర్ర నీరు చేరిందంటే ఆ ప్రాంత ప్రజలకు, రైతులకు గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. ప్రమాదకరమైన వరదలు ముంచెత్తితే ఎవరూ ఏమి చేసేది ఉండదు. కాని చిన్నపాటి వరదనీటికే ముంపుకు గురై రాకపోకలు స్తంభించిపోతుంది. ఆ సమస్యను పరిష్కరించాలని ఎన్నోఏళ్ళ నుంచో ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం రైతులు, అలాగే రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన తోకలంక ప్రజలు వేడుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ సమస్యనే వారు లేవనెత్తారు. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనలతో రూ.ఎనిమిది లక్షలతో అక్కడ తూరలు వేసి కాజ్-వే నిర్మిస్తున్నారు. ఈ కాజ్-వే వల్ల ఏమవుతుందంటే చిన్నపాటి వరద నీటికి ముంపు సమస్య ఉండదు, తూరలు ద్వారా నీరు వెళ్లిపోవడం వల్ల రాకపోకలు సాగించవచ్చు, అదీకాక ఇప్పటివరకు వరదలు వచ్చి వెళ్లినప్పటికీ ఈ పాయలోని నీరు నెలల తరబడి తగ్గేది కాదు, ఆ సమయంలో తోకలంక ప్రజలతో పాటు రైతులకు తీవ్ర అవస్థలు ఎదురయ్యేవి. ఇప్పుడు ఈ కాజ్-వే నిర్మించడం వల్ల భారీగా వరదలు వచ్చినప్పుడు తప్ప సాధారణ రోజుల్లో ఇబ్బందులు ఉండవు. మూలస్థానం ఏటిగట్టు దిగువన గల పాయలో దీనిని నిర్మిస్తున్నారు. మండల పరిషత్ నుంచి రూ.5 లక్షలు మంజూరు కాగా ఆ గ్రామస్తులు మరో మూడు లక్షలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తం రూ.ఎనిమిది లక్షలతో అక్కడ కాజ్-వే నిర్మాణం జరుగుతుంది. ఆ నిర్మాణ పనులను సోమవారం స్థానిక ఎంపీడీవో ఎ. రాజు పరిశీలించారు. వీలైనంత తొందరలోనే నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# రెండుద శాబ్దాలు కావస్తున్న పుష్కర పునరావాస కాలనీ సమస్యలు పట్టించుకోరా?.

## పాటంశెట్టి సూర్యచంద్ర.







**జగ్గంపేట జూలై14.మనం న్యూస్ :** .జగ్గంపేటనియోజకవర్గం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో 2007వ సంవత్సరంలో పుష్కర కాలువ నిర్మాణంలో భాగంగాసుమారు 150 గృహాలు కూల్చేసారని బాధితులందరికీ పుష్కర పునరావసకాలనీ ఏర్పాటు చేసి సిమెంట్ రోడ్లు, మంచినీటి సదుపాయం ,వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి ప్రభుత్వమే పక్కా భవనం నిర్మించి ఇస్తామని పెద్దాపురం ఆర్డీవో , జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన హామీ మేరకు పునరావాస కాలనీ వద్ద ఇచ్చిన కాళీ స్థలాలలో తాటి ఆకు పాకలు వేసుకుని జీవిస్తున్నామని గత 18 సంవత్సరాల నుండి సంబంధిత అధికారులను తమ సమస్యలు పరిష్కరించాలని గృహాలు నిర్మించాలని అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంపై బాధితులంతా సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర కు తమ కష్టాలు వివరించారు. సూర్యచంద్ర పుష్కర కాలనీ సందర్శించి వారి బాధను స్వయంగా చూసి బాధితులు అందరిని కిర్లంపూడి తహసిల్దార్ వద్దకు తీసుకువెళ్లి సమస్య వివరించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఫిర్యాదు చేయడమైనది.గౌరవ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు మరియు అధికారులు స్పందించి పుష్కర పురావస కాలనీ బాధితులు అందరికీ న్యాయం చేయాలని బాధితుల పక్షాన పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా పొన్నాడ పుట్టినరోజు వేడుకలు



**కాట్రేనికోన జులై 14 మనం న్యూస్.:** ముమ్మిడివరం మాజీ శాసన సభ్యులు పొన్నాడ సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు మండలం లోని పల్లంకుర్రు పంచాయతీ పల్లంకుర్రు గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జైభీమ్ నగర్ కూడలి నందు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి మిఠాయి లు పంచారు. కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు రత్న ప్రసాద్, సెక్రటరీ కే రమేష్ బాబు, ఎంపీటీసీ జి తిరుపతి వెంకటేశ్వర రావు, కే సత్యనారాయణ,సాపే సూర్య ప్రకాష్, వెంకట రమణ, ధోని, శ్రీను, సతీష్, సుమంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతా రాంబాబు కు సన్మానం



**కాట్రేనికోన జులై 14 మనం న్యూస్** తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు సాహితీవనం సాహిత్య సంస్థ వ్యవస్థాపకులు శాంతికృష్ణ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవం హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాలో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాట్రేనికోన కు చెందిన చింతా రాంబాబు హాజరయ్యారు. ఈ సంస్థ ఫేస్బుక్ ముఖంగా సంవత్సరం లో ప్రతీ నెల కవితల పోటీ నిర్వహించి ఆ పోటీలలో విజేతగా నిలిచిన కవితలను మిళిత కవితా సంకలనంలో చేర్చి, విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ కవి, సాహితీ వేత్త డా. ఏనుగు నరసింహ రెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్ సత్య జీ, సుమన ప్రణవ, వెంకట్ కంచిపాటి మరియు ఇరు తెలుగు రాష్ట్రాల నుండి వందకు పైగా కవులు, రచయితలు పాల్గోవటం జరిగింది.

# అధునాతనమైన గెలాక్సీ జెడ్ సిరీస్ కోసం ముందస్తు ఆర్డర్లను ప్రారంభించిన శాంసంగ్




**గాంధీనగర్ జులై 14 మనం న్యూస్:** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తమ అధునాతనమైన గెలాక్సీ జెడ్ సిరీస్, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7 కోసం ముందస్తు ఆర్డర్లను తీసుకోవడం ప్రారంభించినట్లు వెల్లడించింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 ఇప్పటివరకు గెలాక్సీ జెడ్ ఫోల్డ్ సిరీస్లో ఉన్న అతి సన్నని, తేలికైన అత్యుత్తమమైన గెలాక్సీ డిజైన్, కెమెరా కార్యాచరణ, ఏఐ ఆవిష్కరణలను కలిగి వుంది. ఇది అల్ట్రా-స్మార్ట్ఫోన్ యొక్క ప్రీమియం పనితీరు, అనుభవాన్ని అందిస్తుంది. అదే సమయంలో ఫోల్డ్ తెరిచినప్పుడు పెద్ద, మరింత లీనమయ్యే డిస్ప్లేతో నూతన స్థాయి సామర్థ్యం, ఉత్పాదకతను అందిస్తుంది. ఇప్పటివరకు వున్న అత్యంత సన్నని, తేలికైన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 సాంప్రదాయ స్మార్ట్ఫోన్ యొక్క రోజువారీ పోర్టబిలిటీ, సహజమైన అనుభూతిని కోరుకునే వారి కోసం రూపొందించబడింది. ఇది పెద్ద, తెరువబడని డిస్ప్లే యొక్క మెరుగైన శక్తి, వశ్యతతో కలిపి వస్తుంది. దాని అతి సన్నని, తేలికైన డిజైన్, విస్తృత శ్రేణి డిస్ప్లేతో, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 మడత పెట్టినప్పుడు సైతం టైపింగ్, బ్రౌజింగ్ ను సులభతరం చేసి సజావుగా ఆన్-ది-గో అనుభవాన్ని అందిస్తుంది.

# రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి

## జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనందరావు, ఎంపీ హరీష్ బాలయోగి ని మర్యాద పూర్వకంగా కలిసిన వెంకన్న.





**ఆలమూరు జూలై 14 మనం న్యూస్ :** చింతలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన నల్లా వెంకటేశ్వరరావు, (వెంకన్న) సోమవారం కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సంధిపూడి నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలతో కల్సి బయలుదేరిన ఆయన వాడపాలెం చేరుకుని ముందుగా బండారు శ్రీనివాస్ స్వగృహంలో ఆయనను కలిసి తనకు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ తగిన సేవలందించి పార్టీకి మంచి పేరు తీసుకురావాల ని వెంకన్నకు బండారు శ్రీనివాస్ సూచించారు. అనంతరం అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులను కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. వెంకన్నను వారిరువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగీత సుభాష్, తోట భవాని వెంకటేశ్వర్లు, తోలేటి సంతోషి అంజిబాబు, గారపాటి శ్రీనివాస్ చౌదరి, పెద్దిరెడ్డి పట్టాభి, సలాది జై ప్రకాష్ నారాయణ, బైరిశెట్టి రాంబాబు, కార్యకర్తలు జన సైనికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, డ్రగ్స్ అవేర్నెస్ పై అవగాహనా కార్యక్రమం

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై విద్యార్థినిలకు అవగాహనా కల్పించిన రూరల్ సీఐ.







**ఆత్రేయపురం జూలై 14 మనం న్యూస్.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఉత్తర్వులు ప్రకారం కొత్తపేట సబ్ డివిజన్ పోలీస్ వారి పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.రాము ఆధ్వర్యంలో మండలంలోని అంకంపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉమెన్, గర్ల్ సేఫ్టీ గురించి సైబర్ క్రైమ్ గురించి డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థి వయసునుండే సమాజం పట్ల గౌరవం, అవగాహన కలిగి ఉండాలని, ఎటువంటి మత్తుపానియాలకు అలవాటు పడకూడదని జాగ్రత్తలు చెప్పారు. ఆడపిల్లలు జాగ్రత్త కలిగి ఉండాలని గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా తమ పట్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తే మొదట స్కూల్ యాజమాన్యానికి చెప్పాలని, అదేవిధంగా తల్లిదండ్రులకు చెప్పాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కరుటూరి రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భయానక వాతావరణం నుంచి భరోసా వైపు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**కొత్తపేట జూలై 14 మనం న్యూస్ :** వైసీపీ హయాంలో గ్రామాల్లో సైతం అశాంతి నెలకొని ఉండేదని, రాష్ట్రమంతా ఒక భయానక వాతావరణం వ్యాపించి ఉండేదని, తరువాత కూటమి అధికారంలోకి వచ్చాక ప్రశాంతత నెలకొందని, రాష్ట్ర అభివృద్ధికి భరోసా లభించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలివెల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే బండారు వద్ద కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆర్డీవో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికై స్థల పరిశీలన



**కొత్తపేట జూలై 14 మనం న్యూస్ :** కొత్తపేటలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న ఆర్డీవో కార్యాలయ నిర్మాణం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం అనువైన స్థల సేకరణకై మార్కెట్ యార్డ్ వద్దనున్న సుమారు మూడు ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి శ్రీకర్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# చేందుర్తిలో జోరుఅందుకున్ననాటు సారా విక్రయాలు

## పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



**గొల్లప్రోలు జూలై14 మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలం చెందుర్తి ఈ బీసీ కాలనీలో పలువురు అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటు సారావిక్రయాలు సాగిస్తున్నారు అన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నా నిరోధించాల్సిన ఎక్సైజ్ పోలీస్ అధికారులుఏమీపట్టనట్లువ్యవహరించడంపైపలుఅనుమానాలువ్యక్తం అవుతున్నాయి ఇప్పటికే చందుర్తిలో యువత విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారారు అని అక్కడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా చెందుర్తిలో ఇంటింటికి బెల్ట్ షాపులు నాటు సారా అమ్మకాలు యదేచ్చగా సాగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దీనిపై సంబంధిత శాఖలఅధికారులుచర్యలు చేపట్టాల ని స్థానిక వాసులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులను యువకులను నాటు సారా భారి నుండి రక్షించాలని ఉన్నత ఎక్సైజ్ పోలీసుఅధికారులను వేడుకుంటు న్నారు..

## ఎరువుల దుకాణం తనిఖీ



**కాట్రేనికోన జులై 14 మనం న్యూస్ :** :రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు పంపిణి చెయ్యాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం కాట్రేనికోన మండలం లోని కాట్రేనికోన గ్రామం లోని శ్రీ వెంకట సుబ్రహ్మణ్యేశ్వర ట్రేడర్స్ దుకాణం నందు సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు వ్యవసాయ అధికారిని బి మృదుల తెలిపారు. సహాయ సంచాలకులు ఎల్ వి మధు, శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ ఇన్స్పెక్టర్ డి వి వి సతీష్ కుమార్ లు తనిఖీలు నిర్వహించారు. ఎరువు లలో ఓ ఫారం లో ఇంక్లూడి అవ్వనటువంటి యూరియా మరియు మురేట్ అఫ్ పోటాష్ విలువ రూ 5,73,700 విలువ కలిగిన ఎరువులు స్టాప్ సేల్ ఇవ్వడం జరిగిందని ఏ ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం..

సాయిరాజ్ పోలవరం తాసిల్దార్..

**పోలవరం జులై 14(మనం న్యూస్):** : పోలవరం మండలం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులతో పోలింగ్ స్టేషన్ రేషనే లైజేషన్ పై సమావేశం నిర్వహించినట్లు పోలవరం తాసిల్దార్ సాయిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మండలంలో 40 పోలింగ్ కేంద్రాలలో పన్నెండు వందల వందల



కంటే ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు నాలుగు ఉన్నాయని అన్నారు. ఎల్ఎన్ డి పేటలో ఉన్న రెండు పోలింగ్ కేంద్రాలు 254,255, పోలవరం పోలింగ్ స్టేషన్ లో 262, కొత్త పట్టిసీమ పోలింగ్ స్టేషన్275 కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రంలో రోడ్ కింద విడదీసి ఆగ్జలరి కేంద్రంగా పక్క రూములను పోలింగ్ కేంద్రాలుగా నిర్వహించుటకు అనుకూలకంగా, కనీస సదుపాయాలు కలవని ప్రతిపాదించడం జరిగిందని అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులతో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈపిఐసి డిటి ఎన్ జయశ్రీ సూపర్నెంట్ కె.యు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్ జూలై 14 మనం న్యూస్)**:శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో సోమవారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, దత్తి జ్యోతి, గద్దల ధనలక్ష్మి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు చెప్పండి -ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన.

సుదీర్ఘకాలం చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం.





**ఏలూరు/ భీమడోలు, జూలై 14, మనం బ్యూరో :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ శ్రేణులపై ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా భీమడోలులో సోమవారం సాయంత్రం జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల వల్ల ఆయా వర్గాల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ఎంపీ వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వివరాలు తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జరిగిన సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని ఎంపీ తెలిపారు. తాను ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఎంపీ వివరించారు. " సుపరిపాలంలో తొలి అడుగు" కార్యక్రమానికి హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు భీమడోలు వాసులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వీర తిలకం దిద్ది, హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకాశపు స్వామి, పుప్పాల సురేష్, గన్ని నాగ గోపాలరావు, శేషగిరి, పి.వెంకటేష్ బాబు, వీర వెంకట సత్యనారాయణ, డి.ప్రసాద్, పుల్లయ్య, గన్ని భరత్, పుప్పాల హరీష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గందరగోళం మధ్య వాయిదా పడ్డ పురుషోత్తపట్నం ఫెర్రి రేవు పాట..

ఫెర్రి పాట నిర్వహించే వేదికపై సీతానగరం జడ్పిటిసి సభ్యురాలి భర్త హల్చల్..

**పోలవరం జూలై 14 (మనం న్యూస్ ):** పోలవరం మండలంలో స్థానిక పాత పోలవరం రేవు నుండి తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపట్నం కి నడిచే ఫెర్రి రేవు పాట మరొక్కసారి వాయిదా పడింది. మండలంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పోలవరం నుండి పురుషోత్తపట్నం కి గోదావరి అవతలికి నడిచే ఫెర్రీ రేవు పాట పాటదారులు, వారి మద్దతుదారుల అరుపులు కేకల మధ్య గందరగోళంలో ఈనెల 17 తారీకు కి వాయిదా పడింది. మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు మొదలైన ఫెర్రి పాటలో నలుగురు పాటదారులు హాజరుకాగ, వారిలో ఒకరికి బోట్ లైసెన్సు లేవన్న కారణంతో ముగ్గురికే ఫెర్రి పాట నిర్వహిస్తామని అధికారులు తెలిపారు తెలిపారు. ఫ్రెర్రీ పాట పాడే ఆ ముగ్గురు పాటదారులలో ఒకరికి లాంచి అందుబాటులో లేదని కొందరు అభ్యంతరం తెలుపగా, ఆ పాటదారుడు ఫెర్రి పాట పాడిన తర్వాత సమయానికి లాంచీ అందుబాటులో తెస్తానని తెలిపాడు. ఈ



విషయమై ఫెర్రి పాటకు వచ్చిన పాటదారులు, వారి మద్దతుదారులు అధికారులతో, కమిటీ సభ్యులతో వాదనకు దిగారు. ఈ గందరగోళం మధ్యన ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక గందరగోళం పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు పాటదారులలో ఒకరికి బోటు లైసెన్స్ ఎక్స్పైరీడ్ అయిందని ఫెర్రిపాటను ఈ నెల 17వ తారీకు కు వాయిదా వేస్తున్నట్లు పోలవరం ఎంపీడీవో తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడుతున్న ఫ్రెర్రీ రేవు పాట వచ్చే నాటికైనా సరిగ్గా జరుగుతుందా లేదా అని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఫెర్రి పాట జరిగిన వేదికపై సీతానగరం జడ్పిటిసి



సభ్యురాలి భర్త వేదికపై ఆసీనులై అధికారులతో ఫెర్రీ పాట నిర్వహణలో పాల్గొనడం కొసమెరుపు.ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సీతానగరం ఎంపీపీ గుర్రాల జోత్స్న, సీతానగరం జడ్పిటిసి సభ్యురాలు చెల్లమళ్ల వెంకటలక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్ సరిపల్లి అనురాధ, పోలవరం ఈవోపీఆర్డి రాజారాం, పురుషోత్తపట్నం పంచాయతీ కార్యదర్శి మథర్ బిబి, పాటదారులు, వారి మద్దతుదారులు పాల్గొన్నారు.

## కామినేనిలో విజయవంతంగా అరుదైన ఈఎన్టీ శస్త్రచికిత్స

- రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో రోగి చెవి వెనుక భాగంలో ఎముకకు గాయం

- ?దెబ్బతిన్న ఎముక ప్రభావంతో నరం నొక్కుకుపోయి వంకరపోయిన రోగి ముఖం

- ట్రోమాటిక్ ఫేషియల్ నెర్వ్ పాల్సీ సమస్యకు అత్యంత క్లిష్టమైన సర్జరీతో పరిష్కారం

- కేవలం 21 రోజుల వ్యవధిలో పేషెంటును పూర్తిగా కోలుకునేలా చేసిన కామినేని హాస్పిటల్

చెవి, ముక్కు, గొంతు శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పి. సునీల్ కుమార్

**గాంధీనగర్ జూలై 14 మనం న్యూస్:** అత్యంత అరుదైన ఈఎన్టీ శస్త్రచికిత్సను కామినేని హాస్పిటల్స్ లో విజయవంతంగా నిర్వహించారు. ప్రఖ్యాత చెవి, ముక్కు, గొంతు శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పి. సునీల్ కుమార్ సాధించిన ఈ విజయం కామినేని విజయప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచిపోతుందని హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ఆర్.ఎస్. వర్ధన్ పేర్కొన్నారు. అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా, సదరు చికిత్స వివరాలను తెలియజేసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నగరంలోని ఇంద్రప్రస్థ హొటల్లో సోమవారం జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ ఎన్.ఆర్.ఎస్. వర్ధన్ మాట్లాడుతూ.. సాధారణంగా ఈ తరహా కేసుల్లో శస్త్రచికిత్స అనంతరం పేషెంట్





కోలుకోవడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుందని తెలిపారు. అయితే, డాక్టర్ సునీల్ కుమార్ అద్భుత నైపుణ్యం ఫలితంగా కేవలం 21 రోజుల్లోనే పేషెంట్ సాధారణ స్థితికి చేరుకోవడం అద్భుతమైన విషయంగా చెప్పుకోవచ్చని అన్నారు. అతి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను అత్యంత కచ్చితత్వంతో నిర్వహించి విజయం సాధించిన డాక్టర్ సునీల్ కుమార్ అభినందనీయులని అన్నారు. ఈ విజయం కామినేని కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం, ఈఎన్టీ శస్త్రచికిత్సా నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ.. "రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు కామినేని న్యూరాలజీ విభాగంలో అడ్మిట్ అయ్యాడు. చికిత్స కొనసాగుతుండగా, మూడు రోజుల తర్వాత పేషెంట్ ఆరోగ్య పరిస్థితిలో కొన్ని మార్పులు సంభవించాయి. ముఖం వంకర పోవడం, కనురెప్పల్లో కదలిక లేకపోవడం వంటి లక్షణాలను పేషెంట్లో గుర్తించాం. ప్రమాదానికి గురైనప్పుడు చెవి వెనుక భాగంలోని టెంపోరల్ బోన్ దెబ్బతింది. దెబ్బతిన్న ఈ ఎముక ముఖ భాగానికి సంబంధించిన కీలక నరాన్ని నొక్కివేయడంతో రోగికి పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. ఈ పరిస్థితిని ట్రొమాటిక్ ఫేషియల్ నెర్వ్ పాల్సీగా వ్యవహరిస్తాం. అత్యంత సంక్లిష్టమైన ఈ సమస్యను పరిష్కరించేందుకు అత్యంత కచ్చితత్వంతో శస్త్రచికిత్స నిర్వహించాల్సివుంటుంది. స్వల్ప తేడాలున్నా శస్త్రచికిత్స సరైన ఫలితాలను ఇవ్వకపోవచ్చు. దాదాపు నాలుగు గంటలు పైగా శ్రమించి విజయవంతంగా సర్జరీ పూర్తి చేశాం. దెబ్బతిన్న ఎముకను సరిచేసి, ఒత్తిడికి గురవుతున్న నరాన్ని సాధారణ స్థితికి తీసుకురాగలిగాం. ఈ తరహా కేసుల్లో రోగులు కోలుకుని సాధారణ స్థితికి చేరుకోవడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. కానీ, అత్యంత కచ్చితత్వంతో సర్జరీ నిర్వహించడం ద్వారా 21 రోజుల్లోనే పేషెంట్ పూర్తిగా సాధారణ స్థితికి వచ్చారు" అని తెలిపారు. ఇటువంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను అత్యంత ప్రభావవంతంగా పూర్తి చేయడం, పేషెంట్ అతి తక్కువ వ్యవధిలోనే సాధారణ స్థితికి చేరుకోవడం తమ కృషికి దక్కిన గొప్ప విజయంగా డాక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. కామినేని హాస్పిటల్స్ నందు అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులతో కూడిన వివిధ వైద్య విభాగాలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయడమే లక్ష్యంగా కామినేని హాస్పిటల్స్ కృషి చేస్తోందని డాక్టర్ సునీల్ కుమార్ వెల్లడించారు. చికిత్సానంతరం కోలుకున్న పేషెంట్ ఈ సమావేశంలో మాట్లాడుతూ.. ప్రమాద ఫలితంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న తనకు డాక్టర్ సునీల్ కుమార్ పునర్జీవితం ప్రసాదించారని అన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ తో పాటు కామినేని వైద్య బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో కామినేని మార్కెటింగ్ హెడ్ కె.ఆర్. రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలలో పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధి

**గాంధీనగర్ జులై 14 మనం న్యూస్ :** పిల్లల్లో వేగంగా పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధి పెరుగుతుందని, తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఎల్ వీపీఈఐ వైద్యులు కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ %ఛ% మయోపియా స్పెషలిస్ట్ సౌభిక్ చెల్ సూచించారు. ఈ మేరకు నగరంలోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో సోమవారం మయోపియా కంటి వ్యాధి పట్ల తల్లితండ్రులకు మరియు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలలోని ప్రస్తుత మయోపియా పెరగడం గమనిస్తే ఇది 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం మందికి అంటే ప్రతి ఇద్దరిలో ఒకరు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది అన్నారు. భారతదేశంలో ముఖ్యంగా పిల్లలలో మయోపియా వేగంగా పెరగడం పైన వారు ఆందోళన వ్యక్తం చేసారు. "సాధారణంగా 6.00 కంటే ఎక్కువ డయోప్టర్లు ఉన్న పిల్లల జీవితంలో తరువాతి కాలంలో అంధత్వ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది." అని ఆయన తెలిపారు. పిల్లల కళ్ళల్లో వృద్ది చెందే మయోపియా వ్యాధి పట్ల పిల్లల తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనించాలన్నారు. మయోపియా వ్యాధి సోకినా వారు దగ్గర వస్తువులను స్పష్టంగా చూడగలుగుతారు కానీ దూరపు వస్తువులు వారికి అస్పష్టంగా కనిపిస్తాయి. ఈ విషయం



తరగతి గదులలో ఉపాధ్యాయులు గమనించవచ్చును. కొందరు పిల్లలు బోర్డు మీద కనిపించే వాటిని చూసి రాసుకోలేక ప్రక్కవారి నోట్స్ చూసి రాస్తుంటారు. కళ్ళు తిరగడం, తరచుగా కళ్ళు రుద్దడం, స్క్రీన్లు లేదా పుస్తకాలు మొహం దగ్గరగా పెట్టుకోవటం, తరగతిలో బోర్డును చూడటంలో ఇబ్బంది పడటం వంటివి మయోపియా వ్యాధికి హెచ్చరిక సంకేతాలని ఆయన చెప్పారు. దీనిని గుర్తించటంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అన్నారు. ఈ వ్యాధికి జన్యుపరమైన మరియు జీవనశైలి రెండూ కారణమని చెప్పాలి. పిల్లలు చదవడం లేదా స్మార్ట్ ఫోన్లు చూస్తూ గంటల తరబడి గడపకుండా కొంచం సేపు అయిన బహిరంగ ప్రదేశాలలో ఆడుకునే విధంగా చూడాలి. తగినంత సమయం బయట గడపక పోవటం కూడ మయోపియా పెరుగుదలకు కారణంగా చెప్పారు. ఆరోగ్యకరమైన అలవాట్లను పిల్లలలో ప్రోత్సహించాలని, ముఖ్యంగా సహజమైన సూర్యకాంతిలో గడపటం, బహిరంగ ఆటలు, నడక, సైకిల్ తొక్కటం వంటివి ప్రోత్సహిస్తే ధృడమైన శరీరంతో పాటు ఆరోగ్యకరమైన దృష్టిని అందిస్తాయన్నారు. ముందస్తు మయోపియా గుర్తింపు కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడానికి ఎల్ వీ పీఈఐ హైదరాబాద్, భువనేశ్వర్, విశాఖపట్నం, విజయవాడలోని తృతీయ కేంద్రాలలో ఇన్ఫర్ మయోపియా కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

## పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ సంజీవని

:- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఆరోగ్య భద్రత చేకూరుతుందన్న మంత్రి దుర్గేష్

నిడదవోలులోని కార్యాలయంలో 33 మంది బాధితులకు రూ.30,94,913 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్

ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో 192 మందికి రూ. 1.84 కోట్ల లబ్ధి చేకూర్చామన్న మంత్రి దుర్గేష్





**నిడదవోలు జూలై 14 మనం న్యూస్ :** సీఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి సంజీవని లాంటిదని, తద్వారా పేదలకు ఆరోగ్య భద్రత చేకూరుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం నిడదవోలులోని పార్టీ కార్యాలయంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో సతమతమవుతున్న 30 మంది బాధిత లబ్ధిదారులకు రూ.22,94,913 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మరో ముగ్గురికి రూ.8 లక్షల విలువైన ఎల్ వోసీ పత్రాలను స్వయంగా పంపిణీ చేశారు. మొత్తంగా 33 మంది బాధితులకు రూ.30,94,913 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో 192 మందికి రూ. 1.84 కోట్ల లబ్ధి చేకూర్చామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని లబ్ధిదారులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిరుపేదలు ఎవరైనా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే వారికి ఆర్థికంగా ఇబ్బంది కలుగకుండా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనారోగానికి గురై వైద్యం చేయించే స్థోమత లేని ఎంతోమంది పేదలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం పొంది ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు. పేదల సంక్షేమం విషయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదని స్పష్టం చేశారు.

చెక్కులు అందుకున్న వారిలో నిడదవోలు పట్టణం, తీరుగూడెం, పందలపర్రు, విజ్జేశ్వరం, డి.ముప్పవరం, గోపవరం, ఉనకరమిల్లి , ఉండ్రాజవరం, కాల్దారి, చివటం, వద్దూరు, పాలంగి, మోర్త, వెంకట్రాయపురం, ముక్కామల, కానూరు, కాపవరం, ఉసులుమర్రు, ఖండవల్లి, అన్నవరప్పాడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులున్నారు.